APTEL /26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

GK MEDIA

కావలెను

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పనిచేయుటకు

జిల్లాల వారిగా

స్టాఫ్ రిపోర్టర్స్, రిపోర్టర్స్ కావలెను

సంప్రదించవలసిన నెం: 9696571571

GK Media Broadcasting Network

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 5 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 ఆదివారం 22 ఫిబ్రవరి 2026 వెల : 05/-

కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

## దిగ్భ్రాంతి కలిగించింది

- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ
- ప్రతిష్టాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్
- ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు



(ఫిబ్రవరి 21) : ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన

మిగతా 2వ పేజీలో..

---

పల్నాడు జిల్లా వినుకొండలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి


## దేశంలో ఏ రాష్ట్రం ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం

- ఘన వ్యర్థాల సేకరణ కోసం స్వచ్ఛ రథాన్ని, ఈ-ఆటోలను ప్రారంభించిన చంద్రబాబు
- సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించామని ఉద్ఘాటన
- ప్రజలకు మెరుగైన జీవనం అందిస్తామని హామీ
- 561 స్వయం సహాయక సంఘాలకు రూ. 100.14 కోట్ల చెక్కు అందజేత

(ఫిబ్రవరి 21) : సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ఏ రాష్ట్రం కూడా ఏపీకి దరిదాపుల్లో లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తాము ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన 'స్వచ్ఛ రథాన్ని', ఈ-ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు.

### దేశంలోనే ఏపీ అగ్రగామి

ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలో ఏ రాష్ట్రమూ ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం. మొదటి తారీఖునే పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నాను. 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఆర్థిక సాయం అందిస్తున్నాం.



2లో

'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం" అని వివరించారు.

### మహిళా సాధికారత, ప్రజల భాగస్వామ్యం

మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. "స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వారు ఈ పథకాన్ని చక్కగా వినియోగించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. లక్ష మంది మహిళలను ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దుతున్నాం" అని పేర్కొన్నారు. పీ4 కార్యక్రమం కింద ఇప్పటివరకు 10 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నామని, వారికి మార్గనిర్దేశం చేసేందుకు లక్ష మంది

---

దేవాలయం లాంటి అసెంబ్లీని

## అపహాస్యం చేస్తారా

- వైసీపీపై మంత్రి ఫైర్..



కృష్ణా, (ఫిబ్రవరి 21) : ఏపీ శాసనమండలిలో వైసీపీ నేతల తీరుపై మంత్రి కొల్లురవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాయకుల ప్రవర్తన చాలా దుర్మార్గంగా ఉందన్నారు. ప్రజా సమస్యల మీద మాట్లాడాల్సిన దేవాలయం లాంటి అసెంబ్లీని.. వైసీపీ సభ్యులు అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. 'జగన్ అసెంబ్లీకి రారు.. శాసనమండలిలో సభ జరగనివ్వరు' అంటూ మంత్రి విరుచుకుపడ్డారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు మద్యం పేరుతో దోచుకోవడమే కాకుండా భూములను కూడా దోచుకున్నారని కొల్లురవీంద్ర ఆరోపించారు. ఆఖరికి ప్రపంచమంతా పవిత్రంగా భావించే తిరుమల లడ్డూను కూడా కల్తీ చేశారన్నారు. తిరుమల లడ్డూలో నెయ్యి వాడకుండా నెయ్యిని సృష్టించారంటూ దుయ్యబట్టారు. కలియుగ దైవంగా భావించే వేంకటేశ్వర స్వామి పటాన్ని.. కాళ్లకు చెప్పులు వేసుకుని పట్టుకుని మరీ శాసనమండలిలో తిరిగారన్నారు.

2లో

---

## ఎస్ఎల్‌బీసీ దుర్ఘటనకు ఏడాది..

- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్..




హైదరాబాద్, (ఫిబ్రవరి 21) : సరిగ్గా ఏడాది కిందట ఫిబ్రవరి నెలలో ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో ఇద్దరి మృతదేహాలు వెలికి తీయగా.. మిగతా వారి జాడ తెలియరాలేదు. అప్పట్లో ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడిచింది.

ఈ ఘటనలో కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ విమర్శలు చేస్తూనే ఉంది. కనీసం చివరిచూపు చూసే అవకాశం లేకుండా కార్మికుల కుటుంబాలను మానసిక క్షోభకు గురి చేసిందని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన జరిగి సంవత్సరం పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఏడాది గడుస్తున్నా మృతదేహాల వెలికితీతలో కానీ, సొరంగం పనుల్లో కానీ ఎటువంటి పురోగతి లేకపోవడం రేవంత్ నిర్లక్ష్యానికి, చేతకానితనానికి నిదర్శనమని కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నాయకులు కమీషన్లు, కాంట్రాక్టులు, వాటాలపై పెట్టే శ్రద్ధ, ఇకనైనా కార్మిక సంక్షేమం, ప్రజా శ్రేయస్సుపై పెడితే ఇటువంటి విషాదాలు పునరావృతం కావని కేటీఆర్ మండిపడ్డారు.

---

శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం

## మహాపాపం



పల్నాడు జిల్లా, (ఫిబ్రవరి 21) : చిలకలూరిపేటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన సంప్రోక్షణ చర్యలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఆలయాన్ని శుద్ధి చేశారు ప్రత్తిపాటి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరునితో వైసీపీ రాజకీయ పరాచకాలు ఆడుతోందని మాజీ మంత్రి తీవ్రంగా విమర్శించారు. స్వామివారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం దుర్మార్గమని.. మహా

2లో

---

కొందరు జర్నలిస్టులు మా మాటలను

## వక్రీకరిస్తున్నారు

- జేసీ ప్రభాకర్ రెడ్డి ధ్వజం



అనంతపురం, (ఫిబ్రవరి 21) : ఏపీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని తన కుమారుడు అన్నారని.. అయితే ఈ మాటలను కొంతమంది జర్నలిస్టులు వక్రీకరిస్తున్నారని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు జర్నలిస్టులు ఏది పడితే అది రాస్తున్నారని ధ్వజమెత్తారు. అస్మిత్ రెడ్డి పెద్ద తప్పు చేసినట్లు ప్రసారం చేస్తున్నారని ఫైర్

మిగతా 2లో...

---


## ఉగ్ర ముప్పు.. ఢిల్లీలో హైఅలర్ట్..



ఢిల్లీ, (ఫిబ్రవరి 21) : ఢిల్లీలో ఎర్రకోటతోపాటు దేశవ్యాప్తంగా మత ప్రాధాన్యం కలిగిన ప్రాంతాల్లో ఉగ్ర మూకలు దాడులకు ప్లాన్ చేస్తున్నట్టు నిఘావర్గాలు గుర్తించాయి. పాక్ ప్రేరేపిత ఉగ్ర సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ) దాడులకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఐఈడీ బాంబులతో దాడులకు తెగబడే అవకాశం ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఫిబ్రవరి 6న పాక్ రాజధాని ఇస్లామాబాద్‌లోని మసీదు వద్ద జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగా ఎల్ఈటీ ఈ దాడులను ప్లాన్ చేస్తోంది. ఇస్లామాబాద్ దాడిలో 31మంది మరణించగా.. 160 మంది గాయాలపాలయ్యారు. అయితే, ఈ దాడికి తామే బాధ్యులమని ఐఎస్ ఉగ్రసంస్థ ప్రకటించుకుంది. గతేడాది నవంబర్ 10న ఢిల్లీలో ఎర్రకోట వద్ద జరిగిన కారుబాంబు దాడిలో 12 మంది మరణించిన విషయం తెలిసిందే. ఇంతకు రెండింతల మంది గాయాలపాలయ్యారు. అల్ ఫలాహ్

2లో

---



భివాండి కోర్టులో

## రాహుల్‌కి ఊరట

- బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం
- 2014లో ఆరెస్సెస్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీ
- ఫిర్యాదు చేసిన ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్

(ఫిబ్రవరి 21) : 2014 నాటి పరువు నష్టం కేసులో మహారాష్ట్రలోని భివాండి కోర్టులో లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆరెస్సెస్‌పై నాడు చేసిన వ్యాఖ్యలకు గాను ఆయనపై మహారాష్ట్రలో కేసు నమోదైంది. ఈ కేసుపై కోర్టులో జరిగిన విచారణకు రాహుల్ గాంధీ ఈరోజు హాజరుకాగా, బెయిల్ లభించింది.

2లో

# దేశంలో ఏ రాష్ట్రం ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం

మార్గదర్శులు ముందుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 561 స్వయం సహాయక సంఘాలకు రూ.100.14 కోట్ల చెక్కును అందించారు.

టెక్నాలజీతో సుపరిపాలన

పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగానికి పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. "దేశంలో ఏ రాష్ట్రం కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు అందించడం లేదు. త్వరలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో శిక్షణ ఇచ్చేందుకు ఏఐ ట్యూటర్‌ను తీసుకువస్తున్నాం. ఇటీవల బిల్ గేట్స్ కూడా రాష్ట్రానికి వచ్చి రైతులు టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆనందం వ్యక్తం చేశారు" అని గుర్తుచేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు.

ఆరోగ్యానికి భరోసా, వ్యవసాయానికి చేయూత

ప్రజల ఆరోగ్యం కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకువస్తున్నామని, పేద కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని ప్రవేశపెట్టి సాగును సులభతరం చేస్తామన్నారు. రైతులు పండించే పంటలకు మార్కెట్ ధర అందేలా, సాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వినుకొండను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ఆలోచన ఉందన్నారు.

స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా పటిష్ట చర్యలు

స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే 'స్వచ్ఛాంధ్ర' లక్ష్యమని సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా సాగుతోందన్నారు. "గత పాలకులు వదిలేసిన 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే బృహత్తర కార్యక్రమం చేపట్టాం. మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ పూర్తి చేస్తాం" అని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించామని, దీనివల్ల పశువులు, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని వివరించారు.

చెత్త నుంచి సంపద.. మారాల్సిన తీరు

చెత్తను సంపదగా మార్చే ప్రక్రియను ప్రోత్సహిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రితో పాటు మరో 5 ప్లాంట్లు త్వరలో ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో 4 లక్షలకు పైగా కుటుంబాలు హోం కంపోస్టింగ్ ద్వారా ఎరువు తయారు చేసుకుంటున్నాయి" అని ప్రశంసించారు. చెత్త నిర్వహణలో జపాన్ పౌరుల తరహాలో మన ఆలోచనా తీరు మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆరా ఎడ్యుకేషనల్ సొసైటీ మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణ




విజయవాడ, ఫిబ్రవరి 21: దీన దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన మరియు సీడ్ఏపి సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఆరా ఎడ్యుకేషనల్ సొసైటీ మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ఆరా ఎడ్యుకేషనల్ సొసైటీ, కరెన్సీ నగర్ బ్రాంచి ప్రతినిధి కిలారు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణ మరియు ఉచిత భోజన-వసతి సదుపాయంతో పాటు శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన చెప్పారు. అభ్యర్థులు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులు అయివుండాలని, వయస్సు 18-30 సంవత్సరాల మధ్య ఉండాలని మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. శిక్షణా కాలంలో సి.ఎన్.సీ టర్నింగ్ ఆపరేటింగ్ తో పాటు ఎంఎస్ ఆఫీస్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఇంటర్వ్యూలకు సన్నద్ధత తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. కావున ఆసక్తిగల అభ్యర్థులు 98485 27798 ఫోన్ నెంబర్ కు కానీ లేదా నాగార్జున నగర్ కాలనీలోని ఆయుష్ హాస్పిటల్ రోడ్లో గల ఆరా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయం లో కానీ సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

# ఈ నెల 23న "డ్రగ్స్‌పై ధండయాత్ర" విస్తృత అవగాహన కార్యక్రమం




జగ్గయ్యపేట: ఫిబ్రవరి 21, :జగ్గయ్యపేట పట్టణ స్థానిక పోలీస్ వారు ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల యువతతో పాటు కుటుంబాలు, సమాజం తీవ్రంగా నష్టపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఈ సామాజిక శత్రువుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "డ్రగ్స్‌పై ధండయాత్ర" అనే విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు,మార్కెట్ యార్డ్ గ్రౌండ్, జగ్గయ్యపేట నందు ప్రారంభమవుతుందని డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తి ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబ జీవితం ఎలా నాశనమవుతుందో ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ ఐక్య ఉద్యమంలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అన్న భేదం లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాం. జగ్గయ్యపేట పట్టణ ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని తమ స్వంత కుటుంబ కార్యక్రమంగా భావించి, పెద్ద సంఖ్యలో హాజరై, డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని పట్టణంలోని ప్రతి గడపకు చేరేలా సహకరించాలని మనస్ఫూర్తిగా కోరడమైనది. అలాగే, ఈ ఉద్యమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క మీడియా మిత్రుడు తప్పనిసరిగా హాజరై, డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చేరవేయాలని ప్రత్యేక విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమానికి రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, అంగన్‌వాడీ, ఆర్టీసీ , ఎక్సైజ్, ఫైర్ సర్వీస్,ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్,మెడికల్ శాఖలు,ఆశా వర్కర్స్, ఉపాధ్యాయులు, డ్వాక్రా సభ్యులు, మహిళా సంఘాలు, జీఎంఎస్కేఎస్ , సచివాలయం సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు,మునిసిపల్ సిబ్బంది,ఫార్మా సిబ్బంది, సురక్ష కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా తెలియజేశారు.

# శ్రీవారిని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం మహాపాపం

పాపమని అన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయాలన్నదే వైసీపీ లక్ష్యమన్నారు. మండలిలో తమకు బలం ఉందని భావించి కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారని రుజువైనా కావాలనే శాసనమండలిలో రచ్చ చేస్తున్నారని ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదారి పట్టించడానికే హెరిటేజ్ సంస్థను రాజకీయాల్లోకి లాగారని తెలిపారు. రాజకీయాలకు తనను వాడుకుంటున్న వారిని శ్రీవారు కచ్చితంగా శిక్షిస్తారనేది చరిత్ర ఎరిగిన సత్యమని హెచ్చరించారు. హిందూ సమాజం, శ్రీవారి భక్తుల మనోభావాలు కాపాడటమే కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన కర్తవ్యమని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు.

# కొందరు జర్నలిస్టులు మా మాటలను వక్రీకరిస్తున్నారు.. జేసీ ప్రభాకర్ రెడ్డి ధ్వజం

అయ్యారు. ఇవాళ (శనివారం) అనంతపురం వేదికగా మీడియాతో జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు.

**తాడిపత్రి అభివృద్ధి గురించి వారికి తెలీదు..**

తాడిపత్రిలో చేస్తున్న అభివృద్ధి ఏంటో జగన్ అండ్ కోకు తెలియదని.. వారికి చెప్పాల్సిన అవసరం లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. జగన్ హయాంలో చేసిన అప్పులకు.. తమ ప్రభుత్వం వడ్డీని కడుతోందన్నారు. ఇప్పుడు తమ గురించి మాట్లాడిన జర్నలిస్టులు.. తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధిని కూడా చూపించాలని సూచించారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నేర్పించిన విజన్‌తో బతుకుతున్నామని వ్యాఖ్యానించారు. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రి, పగలు అనే తేడాలేకుండా శ్రమిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అహర్నిశలు కష్టపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

ప్రాజెక్టులను నిర్లక్ష్యంగా వదిలేశారు..

వైసీపీ హయాంలో పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులను నిర్లక్ష్యంగా వదిలేశారని జేసీ ప్రభాకర్ రెడ్డి దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధి చేసినట్లే.. తాము తాడిపత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. తాడిపత్రి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. ఏప్రిల్ ఆఖరికి తాడిపత్రికి సోలార్ విద్యుత్ వస్తుందని తెలిపారు. కడప, కర్నూల్‌లో లేని విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాడిపత్రిలో ఉందని జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల నిరసన దిగ్భ్రాంతి కలిగించింది

సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

# ఉగ్ర ముప్పు.. ఢిల్లీలో హైఅలర్ట్..

యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఉమర్ మొహమ్మద్ పేలుడు పదార్థాలున్న కారుతో వచ్చి ఆత్మాహుతి దాడికి పాల్పడ్డట్టు పోలీసులు గుర్తించారు. డీఎన్ఏ పరీక్షల ఆధారంగా అతడిని గుర్తించారు. అంతకుముందు, పోలీసులు హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఏకంగా 2,900 కేజీల పేలుడు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని భారీ ఉగ్రకుట్రను ఆదిలోనే భగ్నం చేశారు. దీంతో, తమ ప్లాన్ గురించి పోలీసులకు తెలిసిందన్న కంగారులో ఉమర్ మొహమ్మద్ ఈ దాడికి పాల్పడి ఉంటాడని నిఘావర్గాలు పేర్కొన్నాయి. ఈ కేసుకు సంబంధించి పోలీసులు డా.ముజమ్మిల్ షకీల్, డా.అదిల్ రాథర్‌తోపాటు మరికొందరిని అదుపులోకి తీసుకున్నారు.

# భివాండి కోర్టులో రాహుల్‌కి ఊరట

2014 లోక్ సభ ఎన్నికల సమయంలో మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరెస్సెస్ హస్తం ఉందని అన్నారు. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆరెస్సెస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్ కోర్టులో ఫిర్యాదు చేశారు.

# దేవాలయం లాంటి అసెంబ్లీని అపహాస్యం చేస్తారా.. వైసీపీపై మంత్రి ఫైర్..

సొంత ఖర్చులతో మంత్రి లోకేశ్ క్రికెట్ మ్యాచ్ చూడడానికి వెళ్తే.. దాన్ని కూడా రాజకీయం చేశారంటూ మంత్రి మండిపడ్డారు. మంత్రి లోకేశ్ ప్రభుత్వధనాన్ని ఎక్కడా వృథా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కాగా, సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్రకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆపై స్వామివారి నాగులపుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సీఎం చంద్రబాబు పాలనలో గ్రామాభివృద్ధే లక్ష్యం

## - ప్రజాసేవే ధ్యేయం : ఎంపీ కేశినేని శివనాథ్

## - రాష్ట్రంలోనే తొలి 'యానిమల్ హాస్టల్' ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాద్



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21 (బేతురంగా, నేటి శుభోదయ) : జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో యానిమల్ హాస్టళు కీలక పాత్ర పోషిస్తాయని, జిడిపి లో రెండో స్థానంలో వున్న ఎన్టీఆర్ జిల్లాను పశుసంపద అభివృద్ధి ద్వారా జీడీపీలో జిల్లాను అగ్రస్థానానికి తీసుకు వెళ్లటానికి ముందడుగని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. జగ్గయ్యపేట మండలం గండ్రాయి గ్రామంలో శనివారం పల్లె పండుగ 2.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీకేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, కెడిసిసిబి బ్యాంక్ చైర్మన్ నెట్టం రఘురామ్, విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు లకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఊరేగింపుగా భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామాభివృద్ధికి ఊతమిచ్చే పలు పనులకు ఘనంగా ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ఎంపీ , ఎమ్మెల్యేలకు మహిళలకు హారతులు ఇచ్చి స్వాగతం చెప్పారు. ముందుగా గ్రామంలోని టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ లతో పాటు తదితరులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వం అందించిన సహకారంతో చిట్టూరి పిచ్చయ్య ఏర్పాటు చేసుకున్న మినీ గోకులం షెడ్ ను, బిసి కాలనీలో రూ.70 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, ఎస్సీ కాలనీలో రూ.7 లక్షలతో ఏర్పాటు చేసిన కల్వర్టులు , రూ.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ గోకులం షెడ్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి ప్రారంభించటంతో పాటు, అదే విధంగా రూ.15 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనుల కి ఎంపీ కేశినేని శివనాథ్ శంకుస్థాపన చేశారు. గ్రామాభివృద్ధికి ఊతమిచ్చే పలు పనులు ప్రారంభోత్సవం జరగటంతో ఆ గ్రామప్రజలు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. పంచాయతీ ఆఫీస్ ప్రాంతంలో నిర్వహించిన బహిరంగ సభ లో ఎంపీ కేశినేని శివనాథ్ గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు పాలన లో గ్రామాభివృద్ధే లక్ష్యం -- ప్రజాసేవే ధ్యేయంగా సాగుతోందని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో నరేగా నిధులతో పూర్తైన యానిమల్ హాస్టల్ ను ప్రారంభించటం ఎంతో ఆనందంగా వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలోనూ ఒక యానిమల్ హాస్టల్ ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. కానీ మొట్టమొదటిసారిగా ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న నాలుగు గ్రామీణ నియోజకవర్గాల్లో జగ్గయ్యపేట లో యానియల్ హాస్టల్ అందుబాటులో రాగా, నందిగామ, మైలవరం, తిరువూరులో మూడు హాస్టల్ కూడా త్వరలో ప్రారంభం అవుతాయని తెలిపారు.ఈ గ్రామంలో సుమారు 700 మంది రైతులు సమిష్టిగా పశుసంపదను సంరక్షించుకునే విధంగా ఈ హాస్టల్ ఏర్పాటు చేయటంలో సహకారం అందించారు అలాగే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కృష్ణ మిల్క్ యూనియన్ (విజయ డైరీ) సంస్థ పశువుల ఆహార సరఫరా వంటి అంశాల్లో సహకారం అందిస్తోందన్నారు. అతి తక్కువ సమయంలో సుమారు 15--20 రోజుల్లోనే షెడ్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించడం గమనార్హమంటూ, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో పాటు అధికారులు, గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ కృషి వల్లే రాష్ట్రంలోనే తొలి యానిమల్ హాస్టల్ జగ్గయ్యపేట ప్రారంభించుకోవటం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో మాట్లాడి యానిమల్ హాస్టల్ పైలెట్ ప్రాజెక్ట్ ను ఎన్టీఆర్ జిల్లాకు తీసుకువచ్చినందుకు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు పల్లెబోయిన నాగరాజు, ఏఎంసీ చైర్మన్ మల్లెల సీతమ్మ, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కొట్టారు.

# గరం గరం!..

## - విద్యుత్ సమస్యలపైసర్వసభ్య సమావేశంలో!..
## - అధికారులను నిలదీసిన ఎం.పి.టి.సి, ప్రదీప్ కుమార్!





వి.ఆర్.పురం,ఫిబ్రవరి21(నేటి శుభోదయ ప్రతినిధి)వరరామ చంద్రాపురం మండలకేంద్రంలోని స్థానికమండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో,విద్యుత్ సమస్యలపై వాడివేడిగా గరం గరంగా చర్చసాగింది.గ్రామీణ ప్రాంతాల్లోఎదురవుతున్న కరెంట్ కోతలు,లో–వోల్టేజీ సమస్యలపై ఎం.పి.టి.సి,సభ్యులు ప్రదీప్ కుమార్,అధికారులను సూటిగా నిలదీశారు.ఎటువంటి ముందస్తు సమాచారంలేకుండా,గంటల గంటల తరబడివిద్యుత్ నిలిపివేయడంవల్ల సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా విద్యార్థిని,విద్యార్థులు పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో విద్యుత్ అంతరాయం తీవ్రఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన ఆగ్రహంవ్యక్తంచేశారు. గ్రామాల్లో లో–వోల్టేజీ కారణంగా విద్యుత్ఉపకరణాలుకాలిపోతున్నాయని,దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా అధికారులుపట్టించుకోవడంలేదని మండిపడ్డారు.పొలాల్లో,నివాస ప్రాంతాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న,విద్యుత్ తీగలను సరిచేయాలని,పాతబడినస్తంభాలనువెంటనేమార్చాలని డిమాండ్ చేశారు.పద్ధతి మార్చుకోకపోతే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.ఎం.పి.టి.సి, ప్రదీప్ కుమార్ లేవనెత్తిన అంశాలపై విద్యుత్ శాఖఏ.ఈ స్పందిస్తూ,పెండింగ్‌లో ఉన్న పనులనుత్వరితగతిన పూర్తిచేస్తామని,లో–వోల్టేజీ సమస్య ఉన్న ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకుప్రతిపాదనలుపంపామని వివరణఇచ్చారు.చివరగా,ప్రజలసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంవహిస్తే సహించేదిలేదని,వచ్చేసమావేశం లోపు ఈసమస్యలన్నీ పరిష్కారం కావాలని ఎం.పి.టి.సి ప్రదీప్ కుమార్,అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంతగదు!..

## సర్వసభ సమావేశంలోప్రశ్నల వర్షం!..







వి.ఆర్.పురం,ఫిబ్రవరి 21(నేటి శుభోదయ ప్రతినిధి)మండల కేంద్రమైన రేఖపల్లిలోని ఎం.పి.డి.వో!కార్యాలయసమావేశ మందిరంలో శనివారం,మండల సర్వసభ సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు,ఎం.పి.పి,కారం లక్ష్మి,అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో మండలంలోని వివిధగ్రామాలసమస్యలపై చర్చ జరిగింది.ఈసం దర్భంగా అధికారుల తీరుపై సర్పంచులు, ప్రజాప్రతినిధులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యలసెగ,అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. సమావేశంప్రారంభంకాగానే పలుగ్రామాల సర్పంచులు, తమపరిధిలోని పెండింగ్ సమస్యలను ఏకరవుపెట్టారు. ప్రధానంగా వేసవి కాలం సమీపిస్తున్న కొన్ని గ్రామాల్లో తాగునీటి సౌకర్యం మెరుగుపడలేదని, పైపులైన్ల మరమ్మతులు చేపట్టడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన పనులకుసంబం ధించిన బిల్లుల చెల్లింపులో జరుగుతున్న ఆలస్యంపై అధికారులను ప్రశ్నించారు.గ్రామాల్లో లో–వోల్టేజ్ సమస్య వేధిస్తోందని,అంతర్గత రహదారులుఅధ్వాన్నంగా ఉన్నాయని,సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదని,సర్పంచులు మండిపడ్డారు.? కీలకమైన" శాఖల"అధికారులు సమావేశానికి రాకపోవడంపై ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తంచేశారు.అధికారుల నిర్లక్ష్యంవల్ల ప్రజాసమస్యలు గాలికివదిలేస్తున్నారనిఆరోపించారు. సర్పంచుల ఆవేదనను అర్థం చేసుకున్న ఎం.పి.పి,కారం లక్ష్మి, మాట్లాడుతూ,ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితోపనిచేయాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో సమస్యలనుగుర్తించి, త్వరితగతిన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.తదుపరి సమావేశం నాటికి పెండింగ్ సమస్యలపై స్పష్టమైన పురోగతి ఉండాలని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎంపి.డివో, ఇమ్మానియల్, తహసీల్దార్ సరస్వతి,వివిధ శాఖలమండలస్థాయి అధికారులు, ఎం.పి.టి.సి,లు సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంబగిరి స్వామి ని దర్శించుకున్న కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



నేటి శుభోదయ డోన్ / నియోజకవర్గం ప్రతినిధి :ప్యాపిలి మండలంలోని ఎర్రమల కొండల నడుమ కునుకుంట్ల గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కంబగిరి స్వామి ఆలయాన్ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, యువ నాయకురాలు కోట్ల నివేదితమ్మ భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి అర్చకులు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల ఆయురారోగ్యాలు, సుభిక్షం, శాంతి సమృద్ధులు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులు మరియు స్థానికులతో సమీక్షించారు. భక్తుల రాకపోకలకు సౌకర్యవంతమైన మార్గాలు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్య సదుపాయాలు మెరుగుపర్చాలని సూచించారు. ఆలయ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందేలా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.అనంతరం స్థానిక భక్తులు, నాయకులతో కలిసి ఆలయ ప్రాంగణంలో పరస్పర చర్చలు జరిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


# వి.ఆర్.పురంలో ఘనంగా!రెడ్ బుక్స్ డే!

## - విప్లవసాహిత్యంసమాజమార్పుకు దిక్సూచి!..
## - సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం రాజులు!..




వి.ఆర్.పురం,ఫిబ్రవరి 21(నేటి శుభోదయ ప్రతినిధి)విప్లవ సాహిత్యం సమాజ మార్పుకి ఎంతో ఉపయోగకరమైనదని,సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం రాజులు, స్పష్టంచేశారు. శనివారంమండల కేంద్రమైన వి.ఆర్.పురంలోని సి.పి.ఎం,పార్టీ కార్యాలయం ప్రాంగణంలో "రెడ్ బుక్స్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1848 ఫిబ్రవరి 21న కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్ రాసిన చారిత్రాత్మక గ్రంథం"కమ్యూనిస్టు మేనిఫెస్టో"ప్రచురితమై నేటికి 178 ఏళ్లుపూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. జ్ఞానమే ఆయుధం -- స్టడీ సర్కిల్ నినాదం:స్థానిక స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియ...

# బుట్టాయిగూడెం రోడ్డు పద్మా థియేటర్ సమీపంలో ప్రమాదకరంగా మారిన కరెంటు పోల్



జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 22 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం ప్రేమ్ కిరణ్ ) : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం బుట్టాయిగూడెం రోడ్‌లో పద్మా థియేటర్ సమీపంలో ఉన్న కరెంటు పోల్ ప్రమాదకర స్థితిలో ఉండడం స్థానిక ప్రజల్లో ఆందోళనకు గురవుతున్నారు నిత్యం పర్యవేక్షణ చేయవలసిన ఎలక్ట్రికల్ సిబ్బంది నిర్లక్ష్యం వలన కరెంటు పోల్ చుట్టూ మొక్కలు పెరిగి అస్తవ్యస్తంగా మారినట్లు తెలుస్తోంది అంతేకాకుండా కరెంటు పోల్‌కు అనుసంధానంగా ఉన్న పలు కేబుల్స్ దిగువకు వేలాడుతూ ఉండటం వల్ల ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోననే భయాందోళనలు నెలకొన్నాయి ముఖ్యంగా ఈ మార్గంలో నిత్యం రాకపోకలు అధికంగా ఉండటం వల్ల ప్రజలు ప్రాణభయంతో ప్రయాణిస్తున్నారు వైర్లు ప్రమాదకర స్థాయిలో కిందకు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న కరెంటు పోల్‌ను తక్షణమే మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు

# బస్టాండ్‌లో పార్కింగ్ సౌకర్యాల అభివృద్ధి భద్రతా ఏర్పాటు

## డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి.



నేటి శుభోదయ డోన్/ నియోజకవర్గ ప్రతినిధి :ప్యాపిలి బస్టాండ్‌లో పార్కింగ్ సౌకర్యాల అభివృద్ధి మరియు భద్రతా ఏర్పాట్లపై డిపో మేనేజర్‌తో సమగ్రంగా చర్చించిన డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, బస్టాండ్‌లో వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలం కేటాయింపు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరంపై అధికారులకు సూచనలు ఇచ్చారు.అదేవిధంగా, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపర్చాలని ఆదేశించారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

# బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో తనిఖీ



బాపట్ల నేటి శుభోదయ, ఫిబ్రవరి 21 : తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో గ్లోరియా శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కార్యాలయ రికార్డులను సమగ్రంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. సిబ్బంది హాజరు నమోదు, విధుల నిర్వహణ తీరును తనిఖీ చేశారు. కంప్యూటర్ విభాగాన్ని సందర్శించి పట్టాదారు పాసుపుస్తకాలు, కుటుంబ సభ్యుల ధృవపత్రాల అర్జీల పరిశీలన చేశారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని విచారణ కొరకు ఫీల్డ్ లో ఉన్న యెడల ఫోన్ లో అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు తహసీల్దార్ షేక్.సలీమా సహా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన స్వచ్ఛ రథంవాహనాన్ని ప్రారంభించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



నేటి శుభోదయ డోన్/ నియోజకవర్గ ప్రతినిధి : ప్యాపిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణకు కీలకమైన చర్య ప్రారంభమైంది. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన నూతన స్వచ్ఛ రథం వాహనాన్ని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుక్కు ఇవ్వండి సరకులు తీసుకోండి అనే నినాదంతో ఈ స్వచ్ఛ రథం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తుంది. ప్రజలు తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే, వాటి బదులుగా నిత్యావసర సరుకులను రథం సిబ్బంది అందజేస్తారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్‌కు పంపడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాలను తగ్గించాలంటే ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే వ్యర్థాల సరైన నిర్వహణ తప్పనిసరిగా అమలు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో శుభ్రత మరింత మెరుగుపడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా గణనీయమైన తోడ్పాటు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ అమ్మవారి పుట్టింటి పసుపు కుంకుమ బండ్లు కొరకు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆలయ ఈవో బి మహేశ్వర్ రెడ్డి ఆర్డీవో బాలకృష్ణ





ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 21 (బేతురంగా, నేటి శుభోదయ): పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కార్యనిర్వహణాధికారి కార్యాలయం మందు ఈ సమావేశం నిర్వహించారు ఈ సమావేశం కి ముఖ్య అతిథులుగా తిరుపతమ్మ దేవస్థానం నం డిప్యూటీ కమిషన ర్ మరియు కారు నిర్వహణ అధికారి బి మహేశ్వర్ రెడ్డి నందిగామ ఆర్డీవో బాలకృష్ణ అధ్యక్షతోకార్యక్రమాన్ని నిర్వహించినారు.కార్యక్రమం శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పెనుగంచిప్రోలు ది.21.02.2026 శనివారం శ్రీ తిరుపతమ్మ దేవస్థానము నందు నిర్వహించనున్న శ్రీ అమ్మవారి చిన్న తిరునాళ్ల పుట్టింటి పసుపు కుంకుమ బండ్ల సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశం లో ఆర్డీఓ అన్ని శాఖల వారు అమ్మవారి చిన్న తిరునాళ్ళ మహోత్సవమును విజయవంతం చేయవలసినదిగా వివిధ శాఖల సిబ్బందికి తగు సూచనలు సలహాలు జారీ చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి,,బి మహేశ్వర్ రెడ్డి. ఆలయ ఈఈ రమ. ఏఈఓ. రాజు. సూపర్నెంట్ లక్ష్మణ్ . ఏఈ శ్రీనివాసరావు . ఆలయ ప్రధాన అర్చకులు మర్రిబోయిన గోపి బాబు పెనుగంచిప్రోలు మండలం తాసిల్దార్ శాంతిలక్ష్మి పెనుగంచిప్రోలు మండలం ఎంపీడీవో.జీ.శ్రీను. పెనుగంచిప్రోలు మండలం పోలీస్ స్టేషన్ .ఎస్సై కే అర్జున్ పెనుగంచిప్రోలు మండలం ప్రాథమిక ఆరోగ్య శాఖ డాక్టర్ అనురాధ. మరియు. అగ్నిమాపక సిబ్బంది , కార్యనిర్వహక ఇంజనీరు మరియు వివిధల శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వ సమావేశము ది.26/02/2026 మ.గం.03.00 లకు మరలా నిర్వహించుట జరుగును అని ఆర్ డి ఓ బాలకృష్ణ నందిగామ వారు తెలిపారు.తప్పని సరిగా అన్నీ శాఖల అధికారులు పాల్గొనాలి అని తెలిపియున్నారు.

# ఎ కొండూరు మండల ఎస్సీ సంక్షేమ సంఘం ఇన్చార్జిగా మలమంటి ఏలియాబాబు



(నేటి శుభోదయ న్యూస్ )ప్రతినిధి: తిరువూరు ఫిబ్రవరి 21 ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం ు జ. సంక్షేమ సంఘం ఏ కొండూరు మండల ఇన్చార్జిగా మలమంటి ఏలియాబాబునునియమించడం జరిగింది. దీని యొక్క ఉద్దేశం భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలుఎస్సీ కులాలకు సక్రమమైన మార్గంలో అమలు జరిగేలాగా మరియు ుఎ పై నానాటికి పెరుగుతున్న అనేకమైన దాడులు సమస్యలు అట్రాసిటీ కేసులు నీరుగారి పోకుండా చూసే క్రమంలో తిరువూరు నియోజవర్గ స్థాయిలో ఒక పటిష్టమైన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది దానిలో భాగంగా ఏ కొండూరు మండల ఎస్సీ సంక్షేమ సంఘం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంలో. ప్రజా సంఘాలనాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కొంగల కృష్ణ,బాలమర్తివెంకటరత్నం,కోటా కృష్ణ, బుడుపుల మల్లయ్య, బాలమర్తి యేసు రత్నం, జాల రామకృష్ణ,కోట శ్రీనివాసరావు మరియు తదితరులు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# మక్కపేట గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధాన వాయు శివలింగ ప్రతిష్టా మహోత్సవము కార్యక్రమం





ఎన్టీఆర్ జిల్లా, వాత్సవాయిఫిబ్రవరి 21 (బేతురంగా, నేటి శుభోదయ) వత్సవాయి మండలం, మక్కపేట గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధాన వాయు శివలింగ ప్రతిష్టా మహోత్సవము కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితోపాటు రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, జగ్గయ్యపేట మండల కార్యదర్శి గడ్డం రామకృష్ణ, కొండబోలు నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ముగిసిన ఆటోక్యాడ్ శిక్షణా




( నేటి శుభోదయన్యూస్) ప్రతినిధి మైలవరం ఫిబ్రవరి 21 : ఎన్టీఆర్ జిల్లా మైలవరం స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ( ఏపీ ఎస్ ఎస్ డి సి ) వారి సౌజన్యంతో ఆరు రోజుల పాటు నిర్వహించిన ఆటోక్యాడ్ (ఆటోకాడ్ ) శిక్షణా కార్యక్రమం ఈ రోజు తో ముగిసింది. ఈ కార్యక్రమానికి వై.ఏడుకొండలు , ట్రైనర్ , (ఏపి ఎస్ ఎస్ డిసి ) వారు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో అవసరమైన డిజిటల్ డ్రాఫ్టింగ్ నైపుణ్యాలను ద్వితీయ సంవత్సర బి.టెక్ విద్యార్థులకు అందించడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యం. మొత్తం 64 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రాథమిక 2డి ఆకృతుల నుండి క్లిష్టమైన 3డి మోడల్స్ వరకు పూర్తిస్థాయి శిక్షణ పొందారు. నిపుణులైన శిక్షకుల పర్యవేక్షణలో విద్యార్థులు ఫ్లోర్ ప్లాన్‌లు మరియు బిల్డింగ్ నమూనాలు తయారు చేసే పద్ధతులను నేర్చుకున్నారు. శిక్షణ ముగింపులో నిర్వహించిన తుది మూల్యాంకనంలో పాల్గొన్న విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి అధికారిక ధృవీకరణ పత్రాలను అందుకున్నారు. ఈ సర్టిఫికెట్లు విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్న్‌షిప్‌లకు మరియు ఉద్యోగ అవకాశాలకు ఎంతో దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా . కె. అప్పారావు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎం. మనోజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు కె. హరీష్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కో ఆర్డినేటర్లు గా వ్యవహరించారు .. సివిల్ ఇంజనీరింగ్ విభాగధిపతి ( హెచ్ ఓ డి) డాక్టర్ కె. వెంకట రమణ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు విద్యార్థులను, శిక్షకులను మరియు అధ్యాపక బృందాన్ని ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు అభినందించారు

# స్వచ్ఛరథం... గ్రామీణ లకు ఎంతో ఉపయోగకరం!




పులిచెర్ల, ఫిబ్రవరి 21,(నేటి శుభోదయ) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛరథం వాహనం గ్రామీణులకు ఎంతో ప్రయోజకరంగా ఉంటుందని చిత్తూరు డివిజన్ డెవలప్మెంట్ అధికారి రవికుమార్ అన్నారు. పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం స్వచ్ఛరథాన్ని డిడిఓ రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిడిఓ రవికుమార్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రభుత్వం స్వచ్ఛవతాన్ని ప్రవేశపెట్టిందని, ఈ రథం ద్వారా ఇళ్లల్లో నుండి ప్లాస్టిక్, తుక్కు లాంటి వస్తువులను సేకరించి ఆ వస్తువులకు బదులుగా సరుకులు అందజేయడం జరుగుతుందని అన్నారు. అంతకు మునుపు ఓన్ సోర్స్ రెవెన్యూ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ బాబు,డిప్యూటీ ఎంపీడీవోలు హరికుమార్, సత్యం రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు యువకుల్లో స్ఫూర్తి నింపుతాయి

## - వసంత క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జంపాల సీతారామయ్య లంక లీకేష్



( నేటి శుభోదయ న్యూస్) ప్రతినిధి: మైలవరం ఫిబ్రవరి 21ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం స్థానిక మైలవరం పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. గురువారం నాడు లంక లీతీష్ ఆధ్వర్యంలో మైలవరం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు జంపాల సీతారామయ్య. ముందుగా నిర్వాహకులు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపాల సీతారామయ్య కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువకుల్లో స్ఫూర్తి నింపుతాయని, మానసిక శారీరక ఎదుగుదలఉపయోగపడతాయని అన్నారు. గెలుపు ఓటములు కాకుండా స్ఫూర్తి నింపే విధంగా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునేలా ఉండాలని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన లితీష్ మరియు నిర్వాహకులను అభినందించారు. విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జి కొండూరు మండల పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు కార్యదర్శి లంక నాగేశ్వరరావు ఎస్ ఎస్ స్కూల్ అధినేత మోహనరావు చంద్రగూడెం సహారాసంఘంఅధ్యక్షుడుగోశాల్ మరియు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు

# బాపట్ల గవర్నమెంట్ హాస్పటల్ నందు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర







బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 21 : బాపట్ల గవర్నమెంట్ హాస్పిటల్ నందు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర తన కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ్ ఆధ్వర్యంలో హాస్పటల్ పరిసర ప్రాంతాలు ను సిబ్బందితో కలిసి పరిశుభ్ర చేసినారు హాస్పటల్ ప్రాంగణంలో ఉన్న గార్డెను కూడా శుభ్రపరిచినారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ కె .సిద్ధార్థ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుండ్ల గ్రామంలో జరుగుతున్న కుటుంబ సర్వే ని ఎంపీడీవో బి. బాబు రావు పరిశీలించారు



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 21 :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి చెందిన సంక్షేమ పథకాలు అమలు లో ఏకీకృత కుటుంబ సర్వే కీలక భూమిక పోషిస్తుందని ప్రజలు , ప్రజా ప్రతినిధులు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ సర్వే కి సహకారం అందించాలని బాపట్ల యంపిడీవో బి.బాబురావు కోరారు. పూండ్ల గ్రామంలో జరుగుతున్న కుటుంబ సర్వే ని శనివారం ఎంపిడిఓ బి.బాబురావు పరిశీలించి సర్వే లో కుటుంబ సమగ్ర సమాచారం తో పాటు సంబందిత డాక్యుమెంట్లు కూడా అప్ లోడ్ చేయాలని సిబ్బంది కి సూచించారు. మండల స్వర్ణ గ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు,పూండ్ల పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, స్వర్ణ గ్రామం సిబ్బంది పాల్గొన్నారు.

# సాహో.. సేంద్రియ సాగు..

## - గేమ్ ఛేంజర్‌గా ప్రకృతి వ్యవసాయం

## - విజయవంతంగా ఎన్టీఆర్ ఆర్గానిక్ రైతోత్సవం




( నేటి శుభోదయ న్యూస్ )ప్రతినిధి : తిరువూరు ఫిబ్రవరి 21 ఎన్టీఆర్ జిల్లాలో తొలి విడతగా లక్ష ఎకరాల్లో సాగు దిశగా అడుగులు

ప్రతి రైతూఒకబ్రాండ్అంబాసిడర్, ప్రతి గ్రామం ఒక క్లస్టర్ భూమికి, రైతుకు, సమాజానికి బహుళ ప్రయోజనాలుప్రజలభాగస్వామ్యంతో మహోద్యంగా ప్రకృతి వ్యవసాయం సేంద్రియ వ్యవసాయంతో కార్బన్ క్రెడిట్లు అన్నదాతలకు అదనపు ఆదాయానికి సరికొత్త మార్గంసీఎం దార్శనికతకు అనుగుణంగా ట్రేసబులిటీకి ఏర్పాట్లు విత్తు నుంచి విక్రయం వరకు సమస్త సమాచారం అరచేతిలోనే ఇటు రైతులకు, అటు వినియోగదారులకు ప్రయోజనాలు ప్రకృతి వ్యవసాయం మన సంస్కృతి సమష్టిగా దీన్ని కాపాడుకుందాం రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రకృతి సాగును మహోద్యమంగా ముందుకు తీసుకెళ్లే క్రమంలో సరికొత్త మైలురాయి. రైతులను, వినియోగదారులను, మార్కెటింగ్ విభాగాలు, ప్రకృతి వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలను ఒకేవేదికపైకి తీసుకొస్తూ ఎ.కొండూరు మండలం, కృష్ణారావుపాలెంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ ఆర్గానిక్ రైతోత్సవం విజయవంతమైంది. ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ, శ్రేయాస్ ఫార్మర్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా విస్తృత ప్రజా జాగృతి ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ప్రకృతి సాగు ఉద్యమంలో ప్రతిఒక్కరుభాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు. రైతు సాధికార సంస్థ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, బయో ఇన్‌పుట్స్, పీఆర్ఐటీహెచ్‌యూ (రీజెన్ అగ్రి కార్బన్ ప్రాజెక్టు), బయో ఎరువులు, పురుగుమందులు, బయో రిసోర్స్ సెంటర్ - మార్కెటింగ్ (బీఆర్సీ-మార్కెటింగ్), కార్బన్ క్రెడిట్స్ అండ్ ట్రేసబులిటీ తదితర స్టాళ్లను ఏర్పాటు చేశారు. దేశవాళీ వంగడాలు, జీవామృతం, గో ఆధారిత ఉత్పత్తులు, ఆధునిక యంత్రపరికరాలు, వ్యవసాయ డ్రోన్లు తదితరాలను ప్రదర్శించారు. రేపటి తరానికి సారవంతమైన నేల, ఆరోగ్యకర జీవితాన్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు కదులుదామంటూ ప్రోత్సహించిన కళాజాత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రకృతి సేద్య విధానాలను అనుసరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఏడు మంది రైతులను కార్యక్రమంలో సత్కరించారు.రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ వై.సతీష్, క్రాప్ ప్రొడక్షన్ స్పెషలిస్టు డా. పీఎన్ శివప్రసాద్, హ్యూమన్ ఫస్ట్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ అండ్ సీఈవో సున్నీ వైష్, ప్రబాల్ తోమర్ (కిసాన్ లెడ్జర్), రఘురాం (భూమి ఆర్గానిక్), ఆషా కిరణ్ (అమరావతి విలేజ్ ఆర్గానిక్), శశి కుమార్ (అక్షయ్ కల్ప ప్రైవేట్ లిమిటెడ్) తదితరులు ప్రకృతి వ్యవసాయ రంగ విజ్ఞానాన్ని అందించారు.

లక్ష ఎకరాల లక్ష్యం కార్యాచరణ ప్రారంభంరాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ మాట్లాడుతూ సేంద్రియ సాగువల్ల భూమికి, రైతులకు, సమాజానికి బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని, గిరిజన రైతులు ఎక్కువగా ఉండే ఎ.కొండూరు నుంచి సరికొత్త రూపంలో ప్రకృతి వ్యవసాయం మహోద్యమంగాముందుకెళ్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటగా ఏర్పడిన ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీకి ఛైర్మన్‌గా సేవలందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పెరిగిన సాగు ఖర్చులు, ఆదాయాల్లో అస్థిరతలు, ప్రజారోగ్యానికి కొత్త సవాళు ... వీటన్నింటికీ పరిష్కారం ప్రకృతి సాగు అని పేర్కొన్నారు. నేడు ప్రపంచ మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తులకు బాగా డిమాండ్ ఉందని.. సరఫరా తక్కువగా ఉందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా రైతులను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.దార్శనికతకు అనుగుణంగా ట్రేసబులిటీ

విత్తు ఎంపిక నుంచి పంట కోత, నిల్వ, రవాణా, విక్రయం వరకు ప్రతి దశలో సమాచారాన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేయడం.. ఈ ట్రేసబులిటీ విధానంద్వారావినియోగదారులు కొనుగోలు చేసే ఉత్పత్తి ఎక్కడ పండింది, ఏ సర్వే నంబరులో సాగు చేశారు.. ఏ విధమైన సేంద్రియ ఎరువులు ఉపయోగించారు.. ఇలా సమస్త సమాచారాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకునే ట్రేసబులిటీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. దీంతో మార్కెట్లో నమ్మకం పెరిగి, రైతులకు మెరుగైన ధరలు, వినియోగదారుని ఆరోగ్యానికి భరోసా కల్పించే వ్యవసాయ ఉత్పత్తులు లభించే అవకాశాలు ఉంటాయన్నారు.ప్రతి రైతూ ఒక బ్రాండ్ అంబాసిడర్, ప్రతి గ్రామం ఒక క్లస్టర్ జిల్లాలో, రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి రైతూ ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా, ప్రతి గ్రామాన్ని ఒక క్లస్టర్‌గా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. మన భూమిని మనం కాపాడుకోవాలి.. మన రైతును మనం గౌరవించుకోవాలి.. మేలైన ఆహారంతో సమాజ ఆరోగ్యానికి భరోసా కల్పించాలి.. ఈ లక్ష్యాలతోనే గౌరవ ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులతో ముందుకెళ్తున్నట్లు దేవదత్ తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో ఆర్గానిక్ సాగుకు సరికొత్త ఉత్సాహం వచ్చిందని పేర్కొన్నారు.

లక్ష ఎకరాలు లక్ష్యంగా అడుగులు ప్రస్తుతం జిల్లాలో 42 వేల మంది రైతులు, దాదాపు 50 వేల ఎకరాల్లో ప్రకృతిసాగు జరుగుతోందని.. తొలి విడతలో లక్ష ఎకరాల్లో సాగు లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పామాయిల్‌లో అంతర పంటలు, ఉద్యాన పంటలు, కూరగాయలు, మిరప వంటి వాటిని పండిస్తున్నట్లు వెల్లడించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించుకోవడంపైనా అవగాహక కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల వారీగా రైతుల గుర్తింపు, క్లస్టర్ల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక మద్దతు, మార్కెట్ లింకేజీలను సమగ్రంగా అమలు చేయనున్నామననారు. ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ స్ఫూర్తి రైతులను తయారు చేసి, వారి ద్వారా ఇతర రైతులకు మార్గనిర్దేశం చేయనున్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించడం ద్వారా నేల సారాన్ని పునరుద్ధరించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. దీని వల్ల భూమి దీర్ఘకాలిక ఉత్పాదకత పెరగడంతో పాటు, రైతుల ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయి.వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి రావడం ద్వారా సమాజఆరోగ్యంమెరుగుపడుతుందని వివరించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉద్యమంలో యూనియన్ కీలక భాగస్వామ్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విత్తు నుంచి విక్రయం వరకు ప్రతిదశలోనూ సహాయసహకారాలు అందిస్తామని.. గో ఆధారిత ఉత్పతులను కొనుగోలు చేసి, రైతులకు సుస్థిర ఆదాయం అందేలా చూస్తామని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండగలా మార్చేందుకు శాయశక్తులా కృషిచేస్తామన్నారు. ప్రపంచ దేశాలు మనవైపు చూసేలా, రాష్ట్రాన్ని సేంద్రియ సాగులో కొత్త దిశగా నడిపించేందుకు కృషిచేస్తామని తెలిపారు. కార్బన్ క్రెడిట్లు అదనపు ఆదాయం సేంద్రియ వ్యవసాయ పద్ధతులు గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను తగ్గించడంలో సహకరిస్తాయి. దీనివల్ల రైతులు కార్బన్ క్రెడిట్ల రూపంలో అంతర్జాతీయ మార్కెట్ ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉంటాయని అధికారులు వివరించారు. ఇది సంప్రదాయ పంటల ఆదాయానికి తోడుగా సరికొత్త ఆదాయ వనరుగా మారనుంది. కార్బన్ క్రెడిట్ ప్రాజెక్టులో చేరడం ద్వారా పంటల ద్వారా, కార్బన్ క్రెడిట్ ద్వారా ఆదాయాన్ని పొందొచ్చు. నేల కార్బన్‌ను నిల్వ చేసినప్పుడు కార్బన్ క్రెడిట్లు ఉత్పత్తి అవుతాయి. కంపెనీలు ఈ క్రెడిట్లను కొనుగోలు చేస్తాయి. ఆ చెల్లింపు రైతులకు కార్బన్ ఆదాయంగా లభిస్తుందని నిపుణులు వివరించారు.మార్కెటింగ్ -- విలువ ఆధారిత ఉత్పత్తులుసేంద్రియ పంటలకు ప్రత్యేక మార్కెట్లు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, ఆన్‌లైన్ విక్రయ వ్యవస్థల అభివృద్ధిపైనా సదస్సులో మేధోమథన చర్చలు జరిగాయి. స్థానికంగా ఉత్పత్తి చేసిన సేంద్రియ ధాన్యాలు, కూరగాయలు, పప్పులు, నూనెలు, విలువ ఆధారిత ఉత్పత్తులను రాష్ట్ర స్థాయిలో మరియు జాతీయ స్థాయిలో మార్కెట్ చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రైతుల ఆర్థిక స్థిరత్వం, పర్యావరణ పరిరక్షణ, వినియోగదారుల ఆరోగ్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ఎన్టీఆర్ జిల్లా సేంద్రియ సాగు విస్తరణలో ఆదర్శంగా నిలవాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, నాగసింధు స్పిన్నింగ్ అండ్ జిన్నింగ్ మిల్లు యజమాని శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారిడీఎంఎఫ్విజయకుమారి, ప్రకృతి వ్యవసాయ అధికారి, డీపీఎం వై.శంకర్ నాయక్, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, పశుసంవర్ధక అధికారి డా. హనుమంతరావు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిన కలెక్టర్ డా"లక్ష్మీశ



( నేటి శుభోదయ న్యూస్) ప్రతినిధి : తిరువూరు ఫిబ్రవరి 21 ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఈ ఫిబ్రవరి నెలలో ఇచ్చిన అంశం జీరో లిట్టర్ గవర్నెన్స్, అనగా చెత్త రహిత గ్రామంగా గ్రామాన్ని తీర్చి దిద్దే దిశగా గ్రామ పరిపాలన చెయ్యటం.ఈ రోజు ఎ. కొండూరు మండలం చీమలపాడు సచివాలయం వద్ద జిల్లా కలెక్టర్ సార్ జీ లక్ష్మీశ ముఖ్య అతిథిగా పాల్గొని సచివాలయ ప్రాంగణం లో మొక్కలు నాటి, విద్యార్థులతో ప్లాస్టిక్ వాడకం నిషిద్ధం అంటూ చేసిన ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామ హరిత రాయబారులను సత్కరించి బియ్యం, నిత్యావసర సరుకులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి పి. లావణ్య కుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా ప్రతి వ్యక్తి వాడకం తగ్గించి పేపర్ లేదా గుడ్డ సంచి వాడాలని , ప్రతి ఇంటిలో తడి పొడి చెత్తను వేరు చేసి ఇస్తే ఆ తడి చెత్త తో వాన పాము ఎరువు తయారు చేసి రైతులకు విక్రయించి , ప్లాస్టిక్ వస్తువులు స్వచ్ఛ రథం ద్వారా గ్రామ గ్రామాల్లో సేకరించి, ఆ ఆ సొమ్ము కు సమానమైన కిరాణా సరుకులుఇస్తామనితెలియచేసారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం నాగలక్ష్మి,డివిజనల్ డెవలప్మెంట్ అధికారి శ్రీమతి వెంకట రమణ, మండల పరిషత్ అధికారులు బొజ్జగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## మసీద్ ను సందర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21(బేతురంగా, నేటి శుభోదయ) : జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామంలోని మసీద్ లో మత పెద్దలు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ను ముస్లిం సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి కొన్ని సమస్యలు తీసుకొని రాగా, వాటిని ఒక్కొక్కటిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తో కలిసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారందరికీ ఎంపీ, ఎమ్మెల్యే రంజాన్ శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీముల్లా, ఏఎంసీ చైర్మన్ మల్లెల సీతమ్మ, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో - కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి లతో



పాటు షేర్ మహహ్మద్ పేట ముస్లిం మత పెద్దలు, స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 'వినుకొండ'లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని పర్యవేక్షించిన చీఫ్ మినిస్టర్ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్..

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె) : పల్నాడు జిల్లా వినుకొండలో 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ (క్యాబినెట్ మినిస్టర్ ర్యాంక్), రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ పాల్గొన్నారు.






ముఖ్యమంత్రి పర్యటన వ్యవహారాల శాఖ మంత్రి పెందుర్తి వెంకటేష్ వినుకొండ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులతో సమీక్ష నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు వెంకటేష్ ప్రణాళికాబద్ధంగా కృషి చేశారు.

# శాసనమండలిలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలకు వైసిపి చేసిన అపచారానికి తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో సంప్రోక్షణా పూజలు నిర్వహించిన... ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ

## - హిందూ సమాజానికి జగన్, బొత్స సత్యనారాయణ, వైసీపీ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలి - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ డిమాండ్





కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 21 నేటి శుభోదయ :గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో జరిగిన స్వామివారి లడ్డూ కల్తీ అంశంలో పట్టుబడి, దానిని కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులు తప్పులు మీద తప్పులు చేస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శనివారం శాసనమండలిలో వైసీపీ నాయకులు చెప్పులు బూట్లు వేసుకుని స్వామివారి చిత్రపటాలను ప్రదర్శించడం, తరువాత ఆ చిత్రపటాలను విసిరివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా శనివారం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో ప్రాచీన ప్రసిద్ధ క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి(జీయ్యాన్న) ఆలయం వద్ద శాసనమండలి లో వైసీపీ చేసిన అపచారాన్ని క్షమించమని స్వామివారికి సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డు కల్తీ అంశంలో జగన్, వైసీపీ నాయకులు ఒక తప్పు కప్పిపుచ్చుకోవడానికి ఇంకొక తప్పు చేస్తూ పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఘోర అపచారం చేసి పశ్చాత్తాపం పడకుండా ఇంకా ఎదురు దాడికి దిగడం హేయమన్నారు. శుక్రవారం శాసనమండలిలో చెప్పులతో, బూట్లతో స్వామివారి చిత్రపటాలు పట్టుకుని నినాదాలు చేయడంతో పాటు, స్వామి వారి చిత్రపటాన్ని ఎక్కడపడితే అక్కడ విసిరి వేసారన్నారు. ఈ విధంగా స్వామివారి చిత్రపటాలని విసిరివేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హిందువుల పట్ల, హిందువుల మనోభావాల పట్ల వైసీపీకి ఎంత మాత్రం నమ్మకం, విశ్వాసం లేదన్నారు. జగన్, వైసీపీ నాయకులు హిందూ ధర్మాన్ని అవమానపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. హిందూ సమాజానికి జగన్ ఈ అంశంపై సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా కనీస ఆలోచన తెచ్చుకోవాలని, హిందూ సమాజానికి జగన్, వైసిపి నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దైవం విషయంలో అపహాస్యం చేసేలా ప్రవర్తించవద్దని, తప్పకుండా వైసీపీ పార్టీ, నాయకులు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, పోతుల మోహనరావు, దేవస్థానం చైర్మన్ దాపర్తి సీతారామయ్య, కంటిపూడి సత్యనారాయణ, బుర్రి సత్తిబాబు, దిడ్డి చిన్న శ్రీను, బొల్లం రెడ్డి రామకృష్ణ, కురుకూరి చౌదరి, తాళ్లూరు సర్పంచ్ ఎస్ వీరబాబు, పి వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, య ల్లమిల్లి సీఎం, పీల మహేష్, బస్వా చినబాబు, బోండా శ్రీనుబాబు, కొండ్రు అప్పలరాజు, చిట్యాల బాబ్జి, కందుల జమ్మి, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా పల్లకి ఉత్సవం నిర్వహణ




పులిచెర్ల, ఫిబ్రవరి 21,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మంగళంపేట శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం పల్లకి ఉత్సవం అత్యంత వైభవముగా జరిపారు. ఆలయంలో ఉదయం అభిషేకం నిర్వహించి ధ్వజరోహణం నిర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవం వేదమంత్రాలు, గోవింద నామ స్మరణ తో నిర్వహించారు. వేద పండితులు శ్రీనివాన్ ఆచార్యులు, ప్రధాన అర్చకులు శేషాద్రి ఆచార్యులు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పల్లకి సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# మాతృభాషను ప్రోత్సహించడం వల్ల భాషా వైవిద్యం పెరుగుతుంది

## ఆధ్యాత్మిక వేత్త శ్రీనివాస చక్రపాణి





విజయవాడ, ఫిబ్రవరి 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మాతృభాషలను ప్రోత్సహించడం వల్ల భాషా వైవిద్యం పెరుగుతుందని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, నెల్లూరు డిగ్రీ కళాశాల జువాలజీ అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస చక్రవర్తి అన్నారు. శనివారం శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాలలో మాతృభాషా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. బహుభాషా విద్యను ప్రోత్సహించ బడుతుందని, భిన్నత్వంలో ఏకత్వం, సహనం, పరస్పరగౌరవం వంటి విలువలు పెంపొందు తాయాని అన్నారు. మాతృభాష ప్రాముఖ్యాన్ని, ప్రాభవాన్ని తెలియచేస్తూ అచ్చ తెలుగు జావీద్ వరెన్యులు భక్తపోతన సాహిత్యం ప్రతి ఒక్కరూ చదవాలని అన్నారు. ఆంధ్రమహాభాగవత శ్లోకాలు ఎంతో మంది విద్యార్థినులు చక్కగా ఆలపిస్తున్నారని అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయలను పరిరక్షించే మన మాతృభాషను పరిరక్షించడం మన అందరి బాధ్యతని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ వి. వి. సుబ్రహ్మణ్య కుమార్ మాట్లాడుతూ మాతృభాష ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరూ చాటిచెప్పే విధంగా ఉండాలన్నారు. మాతృబాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలను నిర్వహించారు. పోటీలలో విజేతలు వకృత్వ పోటీలో జ్ఞానశ్రీ, ప్రశాంతి, వ్యాసరచనలో లలిత, చిత్రప్రదర్శనలో హాసిని, పావని లకు బహుమతులను అందచేశారు. తొలి సమిస్టర్ లో సైన్స్, ఆర్ట్స్ 25సెక్షన్ లలో తెలుగులో 100కి 98 మార్కులు సాధించిన కనకమహాలక్ష్మిని దుస్సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు విభాధ్యక్షురాలు డాక్టర్ సరళ, డాక్టర్ మంజుల, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్‌లో స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ

## - రోగులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 21 (నేటి శుభోదయం ప్రతినిధి కోసనం (ప్రేమ్ కిరణ్) :ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నందు స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా చింతలపూడి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను నేరుగా కలుసుకుని వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ పారిశుద్ధ్యం వైద్య సేవలు మందుల లభ్యత సిబ్బంది స్పందన వంటి అంశాలపై సమగ్రంగా పరిశీలించారు ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతర పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి విభాగంలో సమన్వయంతో పని చేయాలని సంబంధిత వైద్యశాఖ అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన సూచనలు చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం పై ప్రతిజ్ఞ అనంతరం మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లక్ష్యం ఆసుపత్రుల వంటి ప్రజావసర కేంద్రాల్లో నాణ్యమైన సేవలు అందించడమేనని తెలిపారు పారిశుద్ధ్యం మరియు వైద్య సేవలలో ఎక్కడా లోపాలు లేకుండా బాధ్యతాయుతంగా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు ముఖ్యంగా రోగుల గౌరవం ఆరోగ్యం భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చింతలపూడి ఏరియా హాస్పిటల్‌ను మరింత మెరుగైన కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే రోషన్ కుమార్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ తో పాటు ఆస్పత్రి సిబ్బంది మున్సిపల్అధికారులుకూటమినాయకులు పాల్గొన్నారు

# చిన్నారి పూనర్విక కు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన... లంక లితీష్




(నేటి శుభోదయ న్యూస్ ) ప్రతినిధి :మైలవరం ఫిబ్రవరి 21ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరంలో సోషల్ మీడియా ద్వారా సమాచారం చిన్నారి పూనర్విక ాహీూ అనే అరుదైనవ్యాధితోబాధపడుతున్న సమాచారం తెలిసిన వెంటనే స్పందించి చిన్నారి పునర్వికాకు తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ శనివారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారి పునర్వికాకు వచ్చిన ఈ ాహీూ వ్యాధికి,అత్యవసర చికిత్స, అధిక మొుత్తంలో ఖర్చుతో వుంది. చిన్నారి చికిత్స నిమిత్తం సొసైటీ నీడ్స్ యూ వెల్ఫేర్అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫండ్స్ కలెక్షన్ చేస్తున్నందున, మీరు చేసే సహాయం ఈ చిన్నారి పెద్ద జీవితమని, ఈ చిన్నారి కి చేసే ఇంజక్షన్ ఎక్కువ ఖర్చుతో ఉందని , ఈ చిన్నారి పునార్విక విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మీడియం ముఖంగా తెలియజేశారు.

# సమాజాభివృద్ధికి యువత కీలక పాత్ర...

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం లో ఇంజనీరింగ్ విద్యార్థులు






నేటి శుభోదయ ప్రతినిధి, మంగళగిరి ఫిబ్రవరి 21 : రాష్ట్రంలో సమాజాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని. పకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణం సమతౌల్యాన్ని కాపాడవచ్చు అని భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం మనందరి కర్తవమని ఆయన అన్నారు మంగళగిరి మండలం కాజా వెంకట రెడ్డి పాలెంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్నికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాతర్ల రమేష్. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వెంకటరెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాలలో ఇంజనీరింగ్ విభాగం విద్యార్థి విద్యార్థులు జాతీయ సేవా పథకం గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామ పరిసరాల్లో అనేక రకాల మొక్కలు నాటారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటా మని ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లభొతుల శ్రీనివాసరావు,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ యడ్ల సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చుండూరు నిర్మల, రాధిక, సుమలత తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులకు అగ్నిప్రమాదం నుంచి బయటపడే చిట్కాలు నేర్పిన అగ్నిమాపక సిబ్బంది






గుడివాడ,ఫిబ్రవరి 21 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) గుడివాడ అగ్నిమాపక ఆరు రోజులపాటు జరిగిన విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 6వ, 7వ తరగతి విద్యార్దిని విద్యార్థులకు మరియు స్కూల్ సిబ్బంది కి స్కూల్ లో అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం చిన్నారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ముగింపు సందర్భంగా ఆరో రోజు కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక శాఖ రోజువారి కార్యకలాపాలు, వాహనాలు, పరికరాల పనితీరు గురించి విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. పాఠశాలలో లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు విద్యార్థులు భయపడకుండా క్రమపద్ధతిలో బహిరంగ ప్రదేశానికి చేరుకోవాలి. పొగ/మంటల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా రక్షించి, అవసరమైతే కృత్రిమ శ్వాస అందించే విధానాన్ని వివరించారు. అగ్నిప్రమాద సమయంలో లిఫ్ట్ లను ఉపయోగించరాదు; మెట్ల మార్గం మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. అగ్నిప్రమాద సమయంలో గది మూలలు లేదా టాయిలెట్లలో దాక్కోవద్దని సూచించారు. అంగవైకల్యమున్నవారు, వృద్ధులు మరియు చిన్నపిల్లలను ముందుగా సురక్షితంగా బయటకు తీసుకురావాలన్నారు. విద్యుత్ అగ్నిప్రమాదాల సమయంలో నీటిని ఉపయోగించరాదు. ముందుగా ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్‌ను ఆపి, పొడి ఇసుక లేదా డ్రై కెమికల్ పౌడర్‌తో మంటలను ఆర్పాలన్నారు. వంటగదిలో గ్యాస్ లీక్ జరిగినపుడు గ్యాస్ రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయడం, సిలిండర్‌ను బహిరంగ ప్రదేశానికి తీసుకెళ్లడం మరియు మంటలు వ్యాపించినపుడు తడిపిన గొనెపట్టా, దుప్పటి,మట్టి, ఇసుకతో మంటలను ఆర్పే విధానాన్ని ప్రదర్శించి చూపించారు.

శరీరానికి మంటలు అంటుకున్నప్పుడు పరుగెత్తకుండా వెంటనే “స్టాప్ , డ్రాప్ , రోల్ ” విధానాన్ని పాటించాలి. దళసరి దుప్పటి లేదా రగ్గుతో కప్పుకోవాలి. 8.అగ్నిమాపక సిబ్బంది ఉపయోగించే పరికరాలతో మంటలను ఎలా ఆర్పుతారో ప్రత్యక్ష ప్రదర్శన ఇవ్వబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొని సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం.. వాసుదేవరెడ్డి అరెస్టు



విజయవాడ, ఫిబ్రవరి 21 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. దాదాపు రూ. 3. 5వేల కోట్ల కుంభకోణంలో రెండో నిందితుడిగా ఉన్న అప్పటి ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. అతడికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు గతంలోనే ఏసీబీ కోర్టు నిరాకరించిన వేళ.. సిట్ అధికారులు ఆయన్ను అరెస్టు చేశారు. విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. మద్యం కేసులో వాసుదేవరెడ్డితోపాటు ఎక్సైజ్శాఖ మాజీ ప్రత్యేక అధికారి దొడ్డా వెంకట సత్యప్రసాద్ కీలక పాత్ర అని.. వారి కేంద్రంగానే కుంభకోణం జరిగిందని విజయవాడ ఏసీబీ కోర్టు గతంలో స్పష్టం చేసింది.మొత్తం కుంభకోణం శరీరమైతే వారిద్దరూ తలలాంటివారని తెలిపింది. తల తీసేస్తే శరీరం కుప్పకూలుతుందని, వాసుదేవరెడ్డి బెయిల్ పిటిషన్ తిరస్కరణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. ముడుపులు ఇచ్చిన కంపెనీలకే మద్యం ఆర్డర్లు కట్టబెట్టడంలో.. వాసుదేవరెడ్డి కీలక పాత్ర పోషించారు. గతంలోనే ఆయన ఇల్లు, కార్యాలయాల్లో సిట్ అధికారులు సోదాలు చేశారు. ఎప్పుడైనా అరెస్టు చేస్తారనే అనుమానంతో వాసుదేవరెడ్డి బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. విజయవాడలోని ఏసీబీ కోర్టుతోపాటు హైకోర్టు కూడా.. వాసుదేవరెడ్డికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించాయి.

**ఈ నెల 27 వరకు రిమాండ్**

**వాసుదేవరెడ్డి రిమాండ్**

ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. సిట్ విచారణకు వాసుదేవరెడ్డి సహకరించారని అతడి తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఆయన అప్రూవర్గా మారినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. ప్రాసిక్యూషన్ ఏజెన్సీకి సహకరిస్తున్నారని, వాసుదేవరెడ్డిని అత్యవసరంగా అరెస్టు చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం ఈ నెల 27 వరకు రిమాండ్ విధించింది. వాసుదేవరెడ్డిని పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించనున్నారు.

# గోదావరి జలాలతో డెల్టా రైతాంగానికి రెండు పంటలకు నీరు

**- మచిలీపట్నం ఎంపీ బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే రాము**

**- మోటూరులో రూ.23.75 లక్షలతో ఇరిగేషన్ రెగ్యులేటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ,ఎమ్మెల్యే**

**- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పోలవరం పనులు తుది దశకు చేరుకున్నాయి: ఎంపీ బాలసౌరి**


**- రైతులకు స్థిరమైన ఆయకట్టు అందించేందుకు విరివిగా ఇరిగేషన్ ప్రాజెక్టులు: ఎమ్మెల్యే రాము**





గుడివాడ, ఫిబ్రవరి 21( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పోలవరం నిర్మాణ పనులు చేరుకున్నాయని ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు పేర్కొన్నారు. గోదావరి జలాలతో రైతాంగానికి రెండు పంటలకు అందిస్తామని అన్నారు. శనివారం గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో రూ. 23. 75 లక్షల నిధులతో పునర్ నిర్మిస్తున్న ఇరిగేషన్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలసౌరి, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి శనివారం శంకుస్థాపన చేశారు. ముందుగా ఎంపీ,ఎమ్మెల్యేలకు మోటూరు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని భగీరథ మహర్షి విగ్రహానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలను పరిష్కరించడం, రైతాంగానికి స్థిరమైన అయుకట్టు అందించడమే లక్ష్యంగా విరివిగా ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నామని అన్నారు. పోలవరం నిర్మాణంతో డెల్టాకు సమృద్ధిగా గోదావరి జలాల రాకతో ,రైతాంగం రెండు పంటలతో సుభిక్షంగా ఉంటారని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గుడివాడ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కూటమికి మద్దతుగా నిలిచిన మోటూరు గ్రామ అభివృద్ధికి.... కూటమి ప్రభుత్వ హయాంలో రూ. 1. 10 కోట్లతో అభివృద్ధి పనులు చేసామన్నారు. ఏడేళ్లుగా ప్రయత్నిస్తున్న ఇరిగేషన్ రెగ్యులేటర్ నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వంలో ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. ప్రాజెక్టు నిర్మాణంతో ఒక్క మోటూరు గ్రామంలోనే కాకుండా పరిసర గ్రామాల ప్రజలకు త్రాగునీటి, సాగునీటి సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ వేసవి సీజన్లో మోటూరు త్రాగునీటి చెరువును అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు అభివృద్ధి పనులకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు అడ్డుపడడం బాధాకరమన్నారు. పార్టీలకంటే గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని కలిసి ఉంటే ఎంతో అభివృద్ధి చేసుకోవచ్చని, ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గ ప్రజల సమస్యలపై వెళ్లిన ప్రతిసారి తక్షణమే స్పందిస్తూ, సమస్యలను పరిష్కరిస్తున్న సోదరుడు ఎంపీ బాలసౌరీకు గుడివాడ ప్రజల తరఫున ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,టిడిపి అధ్యక్షుడు వాసే మురళి,ఎంపీపీ గద్దె పుష్ప రాణి, ఎండిఓ విష్ణు ప్రసాద్, మండల సర్పంచ్ కూరగంటి పద్మ, ఎంపీటీసీ గొర్రె వరలక్ష్మి,పిఎసిఎస్ చైర్మన్ చీకటి శేషగిరి రావు,కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, జనసేన నాయకులు చందు రెడ్డి, ఇరిగేషన్ డిఈ భరత్, బీసీ చైర్మన్ నానారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చీకటి శేషగిరిరావు, పార్టీ నాయకులు గొర్రె రంగ, గంటా బాలాజీ, చలమలశెట్టి సాయి, గంటా చైతన్య, యార్లగడ్డ తేజ, గంట లక్ష్మణ్, గండికోట పాండు, కటారి ప్రసాదు, కాట్రగడ్డ రాజేష్, మువ్వా నాగేశ్వరరావు, మానేపల్లి సురేష్,ఇరిగేషన్,మండల పరిషత్,పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశమంతా కూడా స్వచ్ఛందర స్వర్ణాంధ్ర అంటూ పరుగులు పెడుతుంటే





జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 21 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం ప్రేమ్ కిరణ్) : దేశమంతా కూడా స్వచ్ఛందర స్వర్ణాంధ్ర అంటూ వరుగులు పెడుతుంటే జంగారెడ్డిగూడెంలో మాత్రం అందుకు భిన్నంగా పరిస్థితులు కనబడుతున్నాయి కొందరు వివాహం పేరుతో చేస్తున్న అచ్యుత్సాహం మున్సిపల్ కార్మికుల పాలిట శాపంగా మారింది పట్టణంలో ఓ వివాహ వేడుకకు సంబంధించి సిలికాన్ పేపర్లు చల్లుకుంటూ రోడ్లంతా ఊరేగింపు రోడ్డుపై చిందర వందరగా సిలికాన్ పేపర్లు ఎగరడంతో ఇబ్బందులకు గురైన వాహనదారులు పేపర్ల చెత్తంతా రోడ్లపై కుప్పలుగా పేరుకుపోయిన వైనం దీనికి బాధ్యులు ఎవరైనా శిక్ష మాత్రం మున్సిపల్ కార్మికులకే

# ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



నేటి శుభోదయ డోన్ / నియోజకవర్గ ప్రతినిధి : డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ థీమ్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పనులను పరిశీలించి, పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు. ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంపొందించడం, చెత్తను వర్గీకరించి సక్రమంగా నిర్వహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు పరిశుభ్రమైన వాతావరణంలో సేవలు పొందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మిస్సింగ్ కేసు సాధించిన గండేపల్లి పోలీస్ లు

కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 21 నేటి శుభోదయ : గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన ఒక అనామిక మిస్సింగ్,కేసులలో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసి వెను వెంటనే ట్రేస్ చేయాలని ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ వారు. దానిపై గండేపల్లి పోలీస్ స్టేషన్ లో తాళ్లూరు గ్రామం నుండి కనిపించకుండా పోయిన ఒక అనామిక గురించి క్రైమ్ నెంబర్ 28/2026 ఖ/ ఎ ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు. ఈ కేసులో జిల్లా ఎస్పీ.ఇచ్చిన సాంకేతిక సహకారం తో జగ్గంపేట సీఐ వైర్ కె శ్రీనివాస్ ,గండేపల్లి ఎస్ ఐ శివ నాగబాబు ఆధ్వర్యం లో టీమ్ శ్రీకాకుళం జిల్లా వీర ఘట్టం గ్రామం. వద్ద సదరు అనామిక ను ట్రేస్ చేసి గండేపల్లి కి తీసుకొని రావడం జరుగుతుందాని జగ్గంపేట సీఐ వైర్ కె శ్రీనివాస్ తెలిపారు.

# గుడివాడ అంతే బూతు అనే రోజుల నుండి... అభివృద్ధి వైపు పయనిస్తుంది

**-కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ -ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణ...బూరి దాత అన్నే నరసింహారావు దంపతుల విగ్రహావిష్కరణ -ఎమ్మెల్యే రాము,ఎంపీ బాలసౌరిలతో కలిసి విగ్రహాలను ఆవిష్కరించిన....కైకలూరు ఎమ్మెల్యే కామినేని -ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో గుడివాడలో మరింత అభివృద్ధి జరగాలి: ఎమ్మెల్యే కామినేని -ఆసుపత్రిలో రూ.1.85కోట్లతో సిటీ స్కాన్,రూ.76లక్షలతో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు నిధులు మంజూరు:ఎంపీ బాలసౌరి -ఆసుపత్రిలో డయాలసిస్,ట్రోమాకేర్ సెంటర్ల ఏర్పాటుకు కృషి:ఎమ్మెల్యే రాము -ఆస్పత్రిలోని వసతులు పూర్తిస్థాయిలో ప్రజలకు అందించకపోవడంపై...అసంతృప్తిగా ఉంది:ఎమ్మెల్యే రాము**





గుడివాడ ఫిబ్రవరి 21( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ అంటే బూతు అని అర్థం వచ్చే రోజుల నుండి నేడు అభివృద్ధి వైపు పయనిస్తుండడం సంతోషకరమని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో గుడివాడలో మరింత అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. గుడివాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణానికి మూడు కోట్లు విరాళంగా అందించిన దాత అన్నే పుష్ప లీలావతి, నరసింహారావు దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి. ఆస్పత్రి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నే దంపతుల విగ్రహాలను మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములతో కలిసి కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవా తత్పరులు అన్నే దంపతులను నాయకులు పట్టణ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యం ఖరీదైన నేటి రోజుల్లో, ప్రజలకు వైద్య సేవలు చేరువ చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న కృషికి అన్నే దంపతులు లాంటి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయం అన్నారు. సమాజం నుండి మనకు వచ్చిన దాంట్లో, తిరిగి సమాజానికి ఏమిస్తున్నామో ఆలోచించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న కృషిలో దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలన్నారు. ఎంపీ వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పదిమందికి ఉపయోగపడేలా మంచి పనులు చేస్తున్న నరసింహారావు దంపతులు ఆదర్శప్రాయాలనీ కొనియాడారు. గుడివాడ ఆసుపత్రిలో రూ. 1.86 కోట్లతో సిటీ స్కాన్, ఆస్పత్రి ప్రాంగణంలో రూ. 76 లక్షలతో , హోమియో హాస్పిటల్ లో రూ. 45 లక్షలతో సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ మంత్రిగా ఉండగా గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేసిన కామినేని శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు. పదిమందికి మంచి జరగాలన్న లక్ష్యంతో మూడు కోట్ల విరాళాన్ని అందించిన అన్నే నరసింహారావు దంపతులు గొప్ప వ్యక్తులను కొనియాడారు. వీరిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి పనులు చేసేందుకు మరింత మంది ముందుకు రావాలన్నారు. గుడివాడ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్, ట్రోమా కేర్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గుడివాడ ఆసుపత్రిలో ఎన్నో మెరుగైన వసతులు ఉన్న, పూర్తిస్థాయిలో ప్రజలకు చేరువ కాకపోవడం బాధాకరమని, ఆస్పత్రిలో వైద్యులు సిబ్బంది పనితీరుపై అసంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే రాము సభా వేదికగా అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, హాస్పటల్ సూపర్డెంట్ ఇందిరా దేవి, గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రాగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు, అడుసు మిల్లి శ్రీనివాస్, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# గుడివాడ లో పర్యటించిన రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సి.హెచ్. నాగ నరసింహారావు



గుడివాడ, ఫిబ్రవరి 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సి. హెచ్. నాగ నరసింహారావు శనివారం గుడివాడ పురపాలక సంఘాన్ని సందర్శించి వివిధ అభివృద్ధి మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలను సమీక్షించారు. మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ పనులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ప్రాసెసింగ్ పనులను వేగవంతం చేసి వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. తదుపరి 5 సామర్థ్యంతో నిర్మించబడిన మురుగునీటి శుద్ధి కేంద్రం ను పరిశీలించి, పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సూచించారు. పట్టణానికి సరఫరా అవుతున్న మంచినీటి పరిమాణం, ఉత్పత్తి అవుతున్న మురుగునీటి పరిమాణం, అందులో ఎంతమేర ఎస్. టి. పి కు మళ్లించ బడుతున్నదని అనే అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మలవ్యర్థాలను ట్యాంకర్ల ద్వారా ఎస్. టి. పి కి తరలించి శుద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే శుద్ధి చేసిన నీటిని పట్టణంలోని పార్కులు, డివైడర్లు మరియు ఇతర నిర్వహణ అవసరాలకు వినియోగించాలని సూచించారు.ఎస్. టి. పి గుత్తేదారులు ఈ నెలాఖరులోగా మిగిలిన పనులను పూర్తి చేసి ట్రయల్ రన్‌కు సిద్ధం కావాలని ఆదేశించారు. మూడవ వార్డు శాంతినగర్‌లో ఉన్న విండ్రో కంపోస్ట్ ప్లాంట్, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ మరియు కంపోస్ట్ యార్డ్‌ను పరిశీలించి వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించి, జంతువులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గాలి, వెలుతురు మరియు పారిశుద్ధ్య సదుపాయాలు సముచితంగా ఉండేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. సి ఌ డి వ్యర్థాలను నిర్ణీత వేస్ట్ పాయింట్ల వద్దనే సేకరించాలనీ, ఎక్కడ పడితే అక్కడ వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి, పట్టణ పరిశుభ్రత, జీరో లిట్టర్ గవర్నెన్స్, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణతో పాటు పన్నుల వసూళ్ల పురోగతి మరియు ట్రేడ్ లైసెన్సుల జారీపై సమీక్ష నిర్వహించారు. పన్నుల వసూళ్లను వేగవంతం చేసి, ట్రేడ్ లైసెన్సుల జారీ మరియు పునరుద్ధరణలో పురోగతి సాధించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్, సానిటరీ ఇన్స్పెక్టర్, ఏఈలు మరియు ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి బాపట్ల రాజకీయాలలో వైసిపి పార్టీలో ఉన్న ప్రతి ఒక్క నాయకుడి కి ప్రతి ఒక్క కార్యకర్త కి పదవులతో సత్కరించటం జరుగుతున్నది



బాపట్ల నేటి శుభోదయ, ఫిబ్రవరి 21 : బాపట్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య మరియు వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి మరియు రేపల్లె , వేమూరు నియోజకవర్గ పరిశీలకులు చేజెర్ల నారాయణరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు జోగి రాజా , ఆడే చందు , పులి శ్రీను, బి పాల్ తదితరులతో కలిసి మన బాపట్ల అభివృద్ధి ప్రదాత మా లీడర్ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి గారి సహకారంతో నూతనంగా నియమింపబడ్డ వైయస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శి మరియు బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు గారికి శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ మా లీడర్ కోన రఘుపతి గారు బాపట్ల రాజకీయాలలో వైసిపి పార్టీ లో ఉన్న ప్రతి ఒక్క నాయకుడికి ప్రతి పదవులతో సత్కరిస్తూ మన బాపట్ల ప్రజలకు ఎన్నో సేవలు అందించడం కోసం సదవకాశాన్ని అందరికీ కల్పిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# 'పూత దశలో ఉన్న మామిడి తోటలకు వ్యవసాయ శాఖ నిపుణులు ఇచ్చే సూచనలను రైతులు పాటించి చీడ పీడలను నివారించుకోవాలి..'

**- అవగాహన కార్యక్రమంలో విశ్రాంత శాస్త్రవేత్త ఇ. విజయ ప్రసాద్, ఉద్యాన శాఖాధికారి పి.రిని**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): మామిడిలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు ఉద్యాన శాఖ రైతులకు వివరించారు. పూత సమయంలో అదే పనిగా మందులు కొట్టడం మంచిదికాదు. ప్రస్తుతం మామిడి తోటలు పూతదశలో ఉన్నాయి. రైతులందరూ నిపుణులు ఇచ్చే సూచనలను పాటించి చీడ పీడలను నివారించుకోవాలి. మామిడి తోటలు పూమొగ్గ దశలో ఉన్నట్లయితే తేనె మంచు పురుగులు, పక్షికన్ను తెగులు, బూడిద తెగులు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ మరియు క్లోరోథలోనిల్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని విశ్రాంతి శాస్త్రవేత్త ఇ. విజయ ప్రసాద్ సూచించారు. మామిడి తోట పచ్చిపూత దశలో వున్నట్లయితే తేనె మంచు పురుగు, బూడిద తెగులు నివారణకు థయామిథాక్సవ్ 0.3 గ్రా. లేదా బుప్రోఫెజిన్ 1.5 మి.లీ మరియు హెక్సాకోనజూల్ 2 మి.లీ లేదా కార్బండజిమ్స్, మాంకోజెబ్ కలిపి 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పండు ఈగ నివారణకు పండు ఈగలను ఆకాకర్షించే బుట్టలను ఎకరానిక్ 4 చొప్పున పెట్టుకోవాలి. 2 లీటర్ల నీటికి 200 ఎం.ఎల్. బెల్లామీ పాకం , 5 ఎం.ఎల్. మలాతిన్, 100 ఎం.ఎల్. పులిసిన కల్లు కలిపినా ఎర మందును ప్లాస్టిక్ పల్లంలో 250 ఎం.ఎల్. చొప్పున పోసుకుని తోటల్లో అక్కడక్కడా ఉంచిన యెడల ఈగలు ఆకర్షించబడి చనిపోతాయి. ప్రస్తుతం తోటకు నీరు అందించడం నిలిపి వేయాలని, తోటలను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.శనివారం గాధరాడ, నర్సాపురం గ్రామాల్లో ఉన్న మామిడి రైతులకు పూత కాపాడుకోడానికి తెగుళ్ల యాజమాన్య పద్ధతులను రైతు శిక్షణ కార్యక్రమంలో వివరించారు. అదే విధంగా మామిడి కాయకు తొడిగే కవర్లు పై ప్రభుత్వం ఇస్తున్న రాయితీని ఉద్యాన అధికారి రిని రైతులకు వివరించారు. కవర్ 2 - రూపాయలు ఉండగా అందులో ప్రభుత్వం 50 శాతం రాయితీ అందిస్తుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో కోరుకొండ మండలం సొసైటీ చైర్మన్ బత్తుల గోపాలకృష్ణ, ఎంపీటీసీ బాలిరెడ్డి రాజు, గ్రామా ఉద్యాన సహాయకులు స్రవంతి,బిసతీష్, ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

# 'ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు నూరుశాతం పూర్తి చేయాలి..'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె) : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం శాసన సభ్యుల కార్యాలయంలో శనివారం ఉదయం మండల అభివృద్ధి అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించిన శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ జరిపారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు నూరుశాతం పూర్తి చేయాలని, పన్నులు వంద శాతం వసూళ్లు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని, ఎమ్మెల్యే బలరామకృష్ణ అధికారులను ఆదేశించారు. మండల అభివృద్ధి అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు పై బలరామకృష్ణ సమీక్ష నిర్వహించారు. పన్నుల వసూళ్ల ప్రగతి కనపరచాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలపై రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండల ఎం.పి.డి.ఓ లు,డిప్యూటీ ఎం.పి.డి.ఓలు, ఏవో లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రాజానగరం నియోజకవర్గం పన్నుల వసూళ్లలో వెనకబడి ఉందని, అభివృద్ధి పనులు చేపట్టడానికి పన్నులు సకాలంలో చెల్లించాలని నచ్చజెప్పాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలో ఉత్తమ ప్రగతి చూపిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఎక్కడ వర్కులు పెండింగ్ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం, కోరుకొండ, రాజానగరం మండలాల అభివృద్ధి అధికారులు, ఈవో ఆర్డీలు, ఏవోలు మరియు నాయకులు పాల్గొన్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .